దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం । 26 । మే । 2026

# లక్ష్మీదేవిపల్లి తహసిల్దార్ పై కలెక్టర్కు ఫిర్యాదు..

**కోర్టు ఆదేశాలను భేఖాతార్ చేస్తు**

**గిరిజనులకు వేధింపులు**

**గట్టుమల్ల సీలింగ్ భూముల్లో ఆదివాసీలకు**

**ఆటంకం కలిగిస్తున్న అధికార యంత్రాంగం**

**ఏకపక్షంగా వ్యవహరిస్తున్న తహసిల్దార్**



**తొలిసమయం, లక్ష్మీదేవిపల్లి, మే 25 :** కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ గిరిజనులను వేధిస్తున్న లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్‌పై సోమవారం జిల్లాకలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని గట్టుమల్లలోని ప్రభుత్వ సీలింగ్ భూముల్లో ఆదివాసీల సాగుకు ఆటంకం కలిగిస్తున్న రాజకీయ నాయకుల అండదండలతో ఇబ్బందుల గురి చేస్తున్నారని ఆ ఫిర్యాదుల పేర్కొన్నారు. హైకోర్టు, ఎజెన్సీ కోర్టుల ఆదేశాలు ఉన్నా ఖాతరు చేయడం లేదని బాధిత పట్టా రైతులు, గిరిజనుల ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండలం, గట్టుమల్ల రెవిన్యూ గ్రామ పరిధిలోని ప్రభుత్వ సీలింగ్ భూములకు సంబంధించిన వివాదంలో స్థానిక లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ వ్యవహారశైలిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. న్యాయస్థానాల స్పష్టమైన ఉత్తర్వులు ఉన్నప్పటికీ, వాటిని బేఖాతరు చేస్తూ తహసీల్దార్ ఏకపక్షంగావ్యవహరిస్తున్నారని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గట్టుమల్ల రెవిన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 112, 113, 114, 115, 116 లోని 72 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని 2007 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం నిరుపేద, నిరుద్యోగ గిరిజనులైన 24 మంది ఆదివాసీలకు పట్టాలు జారీ చేసి, పంచనామా నిర్వహించి స్వాధీనపరిచిందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు.నాటి నుండి నేటి వరకు ఆయా భూముల్లో సదరు పట్టాదారులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ భూములకు సంబంధించి గౌరవ తెలంగాణ హైకోర్టు ( డబ్ల్యూ పి నెంబర్ .6423 ఆఫ్ 2026), కొత్తగూడెం గౌరవ ఎజెన్సీ డివిజనల్ అధికారి వారి కోర్టు ( ఎల్ టి ఆర్ కేసు నెం. 15/2016/ ఎల్ డి పి), భద్రాచలం గౌరవ ప్రభుత్వ అదనపు ఏజెంట్ వారి కోర్టులు ( సిఎంఎ నెం. 29/2018 అండ్ సిఎంఎ నెం. 4/2018 టు సిఎంఎ .11/2017) గిరిజన పట్టా రైతులకు అనుకూలంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయని తెలిపారు.సదరు భూములపై గాని, పట్టాదారులపై గాని ఎలాంటి వ్యతిరేక చర్యలు తీసుకోరాదని కోర్టులు స్పష్టం చేశాయని వివరించారు. అయినప్పటికీ, గట్టుమల్ల గ్రామానికి చెందిన ముగ్గురు నాన్-ట్రైబల్స్ గా ఉన్న చెరుకుమల్లి కృష్ణ, చెరుకుమల్లి వెంకట నర్సయ్య, చెరుకుమల్లి చిన్న నాగేశ్వరరావులకు అధికార పార్టీకి చెందిన కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నకిలీ పత్రాలను సృష్టించారని బాధితులు ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి మండల తహసీల్దార్ వారి కార్యాలయ సిబ్బంది సహకారంతో.. సదరు సాగు భూములను సర్వే చేయాలనే సాకుతో తమను వ్యవసాయం చేసుకోనివ్వకుండా, పంట ఉత్పత్తులను సేకరణ చేయనీయకుండాతీవ్రఇబ్బందులకుగురిచేస్తున్నారని రైతులు వాపోయారు. కోర్టుల ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తూ, గిరిజన రైతుల పొట్టగొట్టే విధంగాఅలా వ్యవహరిస్తున్న లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ తీరుపై, అలాగే నకిలీ పత్రాలతో వేధిస్తున్న నాన్-ట్రైబల్స్ పై తగిన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ని కోరారు. త్వరలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు సమర్పించనున్నట్లు బాధిత గిరిజన రైతులు తెలిపారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత గిరిజన పట్టాదారులు పూణె నాగేశ్వర రావు, కుంజ లక్ష్మయ్య , ఎస్.వెంకటేశ్వర్లు, బి .వెంకటేశ్వర్లు, పడిగ సీతయ్య, శెట్టిపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.